# అనాథుడు

శ్రీ కొత్తరామలింగయ్య

"లక్ష్మి మా చంటి పిల్లాడు చాలాసేపు నుంచి పాలగురించి ఏడుస్తున్నాడు. కొంచెము పాలుంటే యివ్వవూ?..."రమ్మా మా పిల్లవాడికే చాలటంలేదు. నీ పిల్లవాడికి ఎక్కణ్ణుంచి తెచ్చి యివ్వను. గంగి ఇంటికి వెడితే ఇస్తాది." గంగి ఇంటికి వెళ్లాను. అందరి ఇళ్లకూ వెళ్లాను. ఎవరూ లేవన్నారు. పిల్లవాడు పాలకోసం వెక్కి-వెక్కి ఏడుస్తున్నాడు. నేను చూడలేకుండావున్నాను వాడిఏడుపు. వాడి తల్లేవుంటే యీలా ఏడ్వనిస్తుందా......"ఏం రమ్మా ఆలా అంటున్నావు! తల్లిఎక్కడకు వెళ్లింది.

......"అయ్యో ఎరుగవా లక్ష్మి! తల్లి చచ్చిపోయింది......" ఆ! ఆ! ఎప్పుడు చచ్చిపోయింది? ఏమిటి జబ్బు నాకు తెలియనేలేదే?...అయ్యో లక్ష్మి పురిటిలోనే చచ్చిపోయింది..."రమ్మా ఆలాగైతే పిల్లాడికి పాలు ఏలా పోస్తున్నావు.

......"అందరి ఇళ్లకూ వెళ్లి కొంచెం కొంచెం పాలు తీసుకువచ్చి పోస్తున్నాను. కాని రోజూ ఎవరు పోస్తారు......"పోనీ రమ్మా డబ్బాపాలు పోయరాదూ...... "డబ్బాలు పోయటానికి డబ్బెక్కడిది. యిక్కడికే ఎనిమిది రూపాయిల జీతం ఆరురూపాయిలు చేసారు నెలరోజులైన తర్వాత జీతం వస్తాదిగదాఅని తిండికి లేకపోయినా ఒక ఆడ మనిషిని మూడురూపాయిలు ఒప్పున కుర్రాడికి పాలుఇవ్వటానికి పెట్టేరు కాని ఆమనిషి రెండురోజులు వచ్చి మూడోరోజుని జీతం ముందు యిస్తేనేకాని పాలు యివ్వనంది. ఏమైనా తాకట్టుపెడదామంటే ఇంట్లో చిల్లిచెంబైనా లేదు. ఏంచేయను నాకర్మం యీలాగుంది. ఒక్కసారి చచ్చిపోదామనిపిస్తుంది. భగవంతుడు యీ పిల్లాణ్ణి గుదికర్రలా అప్పచెప్పేడు. తల్లిపోయేటప్పుడు తీసుకుపోయిందైనాకాదు..."రమ్మా విచారించకు ......"లక్ష్మి మిల్లుకి వేళైంది పోతాను" ......"రమ్మా ఇందాకానే కూత కూసిందేల" "ఆ!ఆ! కూత కూసిందా!

ఆగుఆగు ఎవరు నీవులోపలికి వెళ్లరాదు. కూతకూసి పావుగంట అయింది...

"అప్పలసామిగారూ పిల్లవాడి పాల కోసం తిరుగుతోంటే ఆలస్యం అయింది... "రమ్మా నన్ను ఏంచేయమంటావు యజమాని ఆజ్ఞ తెలియదూ!..."అప్పలసామిగారూ దయుంచి లోనికిపోనీయండి. యజమానిగారికి కనబడకుండా పనిలోచేరుతా... "రమ్మా ఆలా వీలులేదు. యజమానికి తెలిస్తే నిన్నూ నన్నూకూడా పనిలోంచి గెంటివేస్తాడు..."అప్పసామిగారూ కనికరించండి యీవాళకూడా పనిలో చేరకపోతే నౌకరీ వదులుకోవలసివస్తుంది..."వీల్లేదు పో·

..."పిల్లేదూ పిల్లేదూ ఏలావెళ్లనియ్యావో చూస్తాగాదూ.

"ఎవరక్కడ?"..."మహాప్రభూ సింగు గాణ్ణండి...నీవు పోయిరమ్మ వాణ్ణి ఈలా పిలుచుకురా...చిత్తం ... "ఒరే రమ్మా నీవులోనికి ఏలావచ్చేవురా? ఏం బొమ్మలా నిలబడ్డావు మాట్లాడవేం. అప్పలసామిని త్రోసివేసి లోపలికి వచ్చావాలేదా? ఏం నీ కంత కండకావరం ఎందుకు. యజమాని ఆజ్ఞ పాలించువానిని త్రోసివేసి ధైర్యముగా లోనికి ఏలావచ్చినావురా? అరేసింగూ వీడి నెంబరు కనుక్కొని పుస్తకం తీసుకురా.

"మహాప్రభూ ఆగ్రహించకండి చంటి పిల్లవాడు పాలకోసం ఏడుస్తూంటే పాల కోసం తిరుగుతోంటే ఆలస్యమైంది క్షమించాలి..."నీపిల్లవాడు పాలకోసం ఏడిస్తే నాకేం కావాల. నాకేం తెలీదు ఏం ఇక్కడ నీతాత ఎవడు చేస్తాడనుకున్నావు. కుర్రాడికి ఒకరోజు పాలులేకపోతే చచ్చిపోతాడా,... బాబూ రక్షించాలి నన్ను పనిలోనుంచి తీసివేసి నారంటే చచ్చిపోతాను...... "ఛీ నోరుమూయి అనవసరంగా పేలకు. నీ నంగినంగి వేషాలూ నీవును...... "మహాప్రభూ కనికరించాలి. మీ పాదాలు పట్టుకుంటాను. ఆ. ఆ. రాయకండి. రాయకండి......"ఫో అవతలకు ఫో. సింగూ వీణ్ణి అవతలకు గెంటివేయి...... రమ్మా వెళ్లిపో యజమాని చూసేడంటే నామాట దక్కదు. మనం ఏంచేయగలం. మాసకూలీలం వారు. యజమానులు వారు మన రక్తాన్నిపీల్చే పిశాసులు. మనమాంసాన్ని తినే గ్రద్దలు. మన సంసారాల్ని కూలద్రోసే ద్రోహులు, అన్యాయంగా దొంగతనంగా కట్టిహింసించే దొరలు. వార్ని మనం ఏం చేయలేం. "ఆ...ఏంచేయ్యలేం యీరక్తపిపాసులు, యీ మాంసభక్షాదులు మనయొక్క వేడిరక్తంవుప్పొంగిందంటే......ఆ నాముద్దు బిడ్డడుగో...నాసుబ్బి పెళ్లోకూర్చొని పాలు త్రాగుతున్నాడు. ఆ. సుబ్బీ... ఆ బిడ్డా త్రాగు కడుపార త్రాగు...... "రమ్మా యిదేమి యీలా పిచ్చివాడిలా మాట్లాడుతున్నావు...... "పోరా నా పిల్లవాడు హాయిగా పాలు త్రాగుతూవుంటే లాగి వేస్తావు...... "కాదు రమ్మా ఇది అంతా పొరపాటు వట్టిభ్రమ. నీవు మిల్లు ఆవరణలో వున్నావు..."బాబూ రమ్మ వున్నాడండీ ..."ఎవరు వారు"... "నేను లక్ష్మిని రమ్మా ..."ఏం లక్ష్మి"... "ఏంలేదు రమ్మా అలా గున్నావే"..."ఏంలేదు లక్ష్మి ఇంకేముంది నాకొంప మునిగిపోయింది నారోజులు దగ్గర సమీపించేయి... "రమ్మా నా కప్పుడే తెలిసిందా? ఎవరు చెప్పేరు...... "ఏమిటి లక్ష్మి చెప్పడమేమిటి?...... మరి కొంప కూలిపోయిం దన్నావుగా...... "అదికాదు లక్ష్మి కూలిపనినుండి తీసివేసేరు...... "ఆ అదీనా!"......"అదీ అంటున్నావేమి కంగారుగా?...... "ఇంకేముంది నీవు పాలుఅడిగితే లేవన్నారు, నీవు వెళ్లినతర్వాత పాలుదొరికినై. పాలుతీసుకొని నీయింటికివచ్చాను. నీవులేవు. లోపలికి వెళ్లిచూస్తే పిల్లవాడు చచ్చిపో... "ఆ...ఆ... చచ్చిపోయినాడా? హా బిడ్డా నన్నొకణ్ణే ఈలోకంలో వదలేసి వెళ్లిపోయినావా? ఇంక నాకు దిక్కెవ్వరు. ఈ "అనాధుడు" ఎవరినిచూచిఆనందించేది. హాబిడ్డా....